## బాధిత కుటుంబాలకు అండగా ఉంటా

### ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల, అక్టోబర్ 28: బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మండలంలోని నాగారం గ్రామంలో మాడ సౌమ్యశ్రీ, బండారి రాజమ్మ, కానుగుల సరోజన ఇటీవల పలు కారణాలతో మృతిచెందారు. కాగా మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు అండగా నిలుస్తానని చెప్పారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింతిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గుండెబోయిన నాగయ్య, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు చింతిరెడ్డి సాంబరెడ్డి, మండల కో ఆర్డినేటర్ శ్రీనివాస్, పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



మృతురాలి కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

## రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు విద్యార్థుల ఎంపిక

దామెర, అక్టోబర్ 28: రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు దామెర ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్‌ఎం రాజేశ్‌కుమార్ శనివారం తెలిపారు. ఈనెల 30, 31, నవంబర్ 1వ తేదీల్లో సిద్దిపేటలో జరిగే రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు పాఠశాలకు చెందిన అండర్–14విభాగంలో ఎ.అఖిల, బి.జశ్వనిక, డి.హరికృష్ణ, డి.వర్షిత్, అండర్ –17 విభాగంలో నాగరాజు, డి.అర్షిత్‌సాయి ఎంపికయ్యారని వివరించారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను హెచ్‌ఎం రాజేశ్‌కుమార్, పీఈటీ కమలాకర్, ఉపాధ్యాయులు అభినందించారు.




రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

## సఖీ కేంద్రాన్ని ఉపయోగించుకోవాలి

ఆత్మకూరు, అక్టోబర్ 28 : మండలంలోని గూడెప్పాడ్‌లో శనివారం సఖీ వన్ స్టాప్ ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ సహకారంతో కేస్ వర్కర్స్ వీణల, హరిత మాట్లాడుతూ మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విడిపోయే భార్యభర్తలకు కౌన్సెలింగ్‌తో ఒకటిగా కలపడం, వరకట్న వేధింపులు, లైగింక వేధింపులు, ఆడపిల్ల వద్దని అబార్షన్ వేధింపులకు గురిచేయడం, ఇతర కారణాలతో మానసికంగా కుంగిపోయే మహిళలకు, బాలికలకు రక్షణ కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ టీచర్లు, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి

శాయంపేట, అక్టోబర్ 28: మండలంలోని నేరేడుపల్లిలో బోయవాల్మీకి సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి శని వారం ఘనంగా నిర్వహించారు. కుల పెద్దలు వాల్మీకి చిత్రపటానికి కొబ్బరికాయలు కొట్టారు. పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సంఘం పెద్దలు భోగి బుచ్చయ్య, ప్రధాన కార్యదర్శి బేరుగు రాకేశ్, ఉపాధ్యక్షుడు బలవంతుల కుమార్, సంఘ నాయకులు మీనుగు సురేశ్, మీనుగు మల్లయ్య, హరికృష్ణ, లక్ష్మి, విజయ, భరతలక్ష్మి, భాగ్య పాల్గొన్నారు.



వాల్మీకి జయంతి కార్యక్రమంలో సంఘం నాయకులు



మాట్లాడుతున్న బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మడికొండ శ్రీను



బీఆర్ఎస్‌లో చేరిన గరీబ్‌నగర్ కాలనీకి చెందిన బీజేపీ నాయకులు

# ఎమ్మెల్యే చల్లా విజయానికి కృషి చేయాలి

### బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మడికొండ శ్రీను

పరకాల అక్టోబర్ 28: బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఐక్యంగా పార్టీ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విజయం కోసం కృషి చేయాలని పార్టీ పట్టణ అధ్యక్షుడు మడికొండ శ్రీను పిలుపునిచ్చారు. పట్టణంలోని 46, 47, 48, 50, 53, 60, 64 బూత్‌లలో బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పేదలకు సంక్షేమ పథకాలు అందాయన్నారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ఇంటింటికీ తిరిగి ప్రజలకు వివరించాలన్నారు. ఎన్నికల్లో ఎమ్మెల్యే చల్లా గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. బీఆర్ఎస్ పట్టణ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ, పావుశెట్టి వెంకటేశ్వర్లు, నిప్పాని సత్యనారాయణ, చందుపట్ల రమణారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ బండి సారంగపాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, కౌన్సిలర్ దామెర మొగిలి, బీఆర్ఎస్ నాయకులు మేరుగు శ్రీశైలం, గొర్రె రాజు, దుంపేటి నాగరాజు, ఎర్రబెల్లి భాస్కర్‌రెడ్డి, పంచగిరి శ్రీనివాస్, జాఫర్ రిజ్వీ, మార్క రఘుపతి, నక్క చిరంజీవి, బొట్ల నరేశ్, బూత్ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

### గులాబీ జెండా ఎగురవేస్తం

గీసుగొండ: అసెంబ్లీ ఎన్నికల్లో పరకాలలో గులాబీ జెండా ఎగురవేస్తామని డివిజన్ నాయకుడు సుంకరి శివకుమార్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింతం సదానందం అన్నారు. గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ గరీబ్‌నగర్ కాలనీకి చెందిన బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారు మాట్లాడుతూ ధర్మారెడ్డి గెలుపు ఖాయమైందని, మెజార్టీ లక్ష దాటాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గరీబ్‌నగర్ వాసులకు ఇండ్ల పట్టాలు ఇచ్చిందని, గత పాలకులు తమను కేవలం ఓట్ల కోసమే వాడుకున్నారని తెలిపారు. ప్రజలు ఆలోచించి ఓట్లు వేయాలన్నారు. బీజేపీలో చేరిన వారిలో నాయకులు శివరాత్రి తిరుమలేశ్, బొంత సతీశ్, సంపంగి మహేశ్, సైదులు, వెంకటేశ్, పోగుల సంజీవ, రాజశేఖర్, నర్సింహ, రమేశ్, తిరుపతి, మోహన్‌రెడ్డి, రవికుమార్, అజాద్, పూర్ణ, శ్రీకాంత్, మహేశ్ పాల్గొన్నారు.

### పనిచేసే బీఆర్ఎస్‌ను గెలిపించాలి

పరకాల: బీఆర్ఎస్‌తోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని, మరింత అభివృద్ధి చేసే బీఆర్ఎస్ పార్టీని ఎన్నికల్లో మరోసారి గెలిపించాలని బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు ఆముదాలపల్లి అశోక్ అన్నారు. మండలంలోని లక్ష్మీపురంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు ఎనలేని అభివృద్ధిని సాధించాయన్నారు. సీఎం కేసీఆర్ కృషి వల్లే ఇది సాధ్యమైందన్నారు. కాగా బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డిని గెలిపించాలన్నారు. జడ్పీటీసీ సిలువేరు మొగిలి, బీఆర్ఎస్ మండల సమన్వయ కమిటీ నాయకులు నేతాని శ్రీనివాస్‌రెడ్డి, గురిజపల్లి ప్రకాశ్‌రావు, సురేందర్‌రావు, కోరె రమేశ్, రాజు, సురేశ్, నిరంజన్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు అశోక్

# ఎన్నికల తర్వాతే 'గృహలక్ష్మి' బిల్లులు

### మండల సభలో ఎంపీడీవో వీరేశం

గీసుగొండ, అక్టోబర్ 28: ఎన్నికల కోడ్ దృష్ట్యా గృహలక్ష్మి పథకం బిల్లులను నిలిపివేసినట్లు ఎంపీడీవో వీరేశం తెలిపారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ భీమగాని సౌజన్య అధ్యక్షతన జరిగింది. పలు శాఖల అంశాలపై అధికారులు, ప్రజాప్రతినిధులు చర్చించారు. ప్రజాప్రతినిధులు అడిగిన అంశాలకు అధికారులు సమాధానం చెప్పారు. ఎంపీడీవో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల వేళ అధికారులు అప్రమత్తంగా ఉండలన్నారు. మండలంలో 270 మంది రైతులకు మంజూరైన నష్టపరిహారం చెక్కులను తీసుకోలేదని, వారు వెంటనే తీసుకోవాలని సూచించారు. గృహలక్ష్మి బిల్లులు ఎన్నికల తర్వాత చెల్లిస్తామన్నారు. 50శాతం రైతు రుణమాఫీ డబ్బులను రైతుల ఖాతాలో జమ చేశామన్నారు. ఎన్నికల కోడ్ ఉన్నందున ఎలాంటి తీర్మానాలు చేయకుండా సమావేశాన్ని ముగించారు. జడ్పీటీసీ పోలీసు ధర్మారావు, వైస్ ఎంపీపీ రడం శ్రావ్య భరత్, ఎంపీటీసీలు గోపాల్, రజిత, భిక్షపతి, కొమాల, నాగరబోయిన రజిత, బేతినేని వీరరావు, మండల అధికారులు డాక్టర్ రమేశ్, ఏఈ ప్రభాకర్, ఎంబీ ఏఈ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



మండల సభలో మాట్లాడుతున్న ఎంపీడీవో వీరేశం

## సోషల్ ఆడిట్ బృందానికి రికార్డులు అప్పగించాలి

దామెర, అక్టోబర్ 28: మండలంలో చేసిన ఎన్ఆర్ఈజీఎస్ పనులపై సోషల్ ఆడిట్ బృందానికి నివేదికలను సమర్పించాలని ఎంపీడీవో కాసర్ల రవీందర్, ఏపీవో శారద ఎఫ్‌ఏలకు సూచించారు. శనివారం మండల కేంద్రంలోని రైతువేదికలో ఎఫ్‌ఏలతో వారు సమావేశమై పలు విషయాలపై చర్చించారు. అనంతరం మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్ పనుల నాణ్యతా ప్రమాణాలను తెలుసుకోవడం, మస్టర్ల నిర్వహణపై సోషల్ ఆడిట్ బృందం తనిఖీలు చేపడుతుందన్నారు. పనులకు సంబంధించి రికార్డులను ఆడిట్ బృందానికి అందజేయాలని ఏఫ్‌ఏలను ఆదేశించారు. టీఏ సురేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే 'గండ్ర'ను భారీ మెజార్టీతో గెలిపించాలి

- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి, సర్పంచ్ రాజిరెడ్డి
- కొత్తగట్టు సింగారంలో ముఖ్య కార్యకర్తల సమావేశం

శాయంపేట, అక్టోబర్ 28: భూపాలపల్లి ఎమ్మెల్యేగా మరోసారి గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్‌రెడ్డి, పత్తిపాక సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి అన్నారు. మండలంలోని కొత్తగట్టు సింగారంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండుసార్లు ఎమ్మెల్యేగా ప్రజలకు సేవ చేసిన గండ్ర వెంకటరమణారెడ్డి హ్యాట్రిక్ విజయం ఖాయమన్నారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలు మరిచిపోవద్దన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం రాబోతున్నదని, మ్యానిఫెస్టోలో ప్రకటించినట్లు అమలు చేస్తారన్నారు. అర్హులైన మహిళలకు రూ.3వేల భృతి, నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి రూ.5లక్షలు బీమా కల్పిస్తుందని, రూ.400కే గ్యాస్ సిలిండర్ అందజేస్తుందని వివరించాలన్నారు. సర్పంచ్ సంతోషా మల్లేశ్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సాంబయ్య, సీనియర్ నాయకుడు సదాశివరెడ్డి, శరబంధం, ఉప సర్పంచ్ సతీశ్, పీఏసీఎస్ డైరెక్టర్ తోట శ్రీను, గొల్లపల్లి సతీశ్, సాయి, మొగిలి, బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ పెంబర్తి వినయ్ ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్‌రెడ్డి